
దివ్యాంగ చిన్నారితో మాట్లాడుతున్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

## నారాయణ సంస్థాన్ సేవలు అభినందనీయం

● స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**సైదాబాద్, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి):** మానవసేవ మాధవసేవగా నారాయణ సేవా సంస్థాన్ అందిస్తున్న సేవలు దివ్యాంగుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నాయని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. నారాయణ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో చంపాపేట మినర్వా గార్డెన్స్‌లో ఆదివారం దివ్యాంగులకు ఉచిత ఆపరేషన్ ఎంపిక, కృత్రిమ అవయవాలు, కాలిపర్ ఉచిత పంపిణీకి కొలత శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్పీకర్ హాజరై జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రమాదాలు, పోలియో, అనారోగ్యాల కారణంగా దివ్యాంగులుగా మారిన బిడ్డలను శిబిరంలో కలవడం తీవ్రంగా కలిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. నారాయణ సంస్థాన్ అందిస్తున్న ఆర్టిఫిషియల్ లింబ్‌తో దివ్యాంగుల మానసిక, ఆత్మస్థైర్యం పెరుగుతుందని తెలిపారు. దివ్యాంగులకు సేవచేయడం, వారిని స్వావలంబనగా మార్చడం ఒక అద్భుతసేవయని కొనియాడారు. ఈ శిబిరంలో దాదాపు 1200 మంది దివ్యాంగుల నమోదు జరిగింది. వైద్య కొలతల పరీక్షల అనంతరం రెండు నెలల్లో అధిక నాణ్యత మాడ్యులర్ కృత్రిమ అవయవాలను ఉచితంగా వారికి అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సంస్థాన్ డైరెక్టర్ వందనా అగర్వాల్, ట్రస్టీ దేవేందర్‌చౌబీసా, మీడియా డైరెక్టర్ భగవాన్‌ప్రసాద్, హరిప్రసాద్ నడ్డా పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి

## వికసిత్ భారత్‌లో విద్యార్థులు భాగస్వాములు కావాలి

● రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి

**అబ్దుల్లాపూర్‌మెట్, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి):** వికసిత్ భారత్‌లో విద్యార్థులు భాగస్వాములు కావాలని తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ వి. బాలకృష్ణారెడ్డి అన్నారు. శనివారం రాత్రి తట్టిఅన్నారంలోని శ్రేయాస్ ఇంజనీరింగ్ కళాశాల 13వ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2047 వరకు భారత్ వికసిత్ భారత్ అవుతుందన్నారు. విద్యార్థులు ఉన్నతమైన ఆశయాలతో సాంకేతిక విద్యలో రాణించాలన్నారు. క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నత విద్యను అభ్యసించాలని విద్యార్థులకు సూచించారు. భవిష్యత్‌లో భారత్‌లో మంచి ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు. అనంతరం అకాడమిక్ టాపర్స్‌కు క్రీడాకారులకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ అనంతుల వినయ్‌కుమార్‌రెడ్డి, సెక్రెటరి చింతల రవీంద్రనాథ్‌యాదవ్, వైస్ చైర్మన్ హృదయరెడ్డి, ప్రిన్సిపాల్ ఉదయ్‌కిరణ్, సీఈవో శరత్‌రెడ్డి పాల్గొన్నారు.


ఉపశమన కేంద్రం ప్రాజెక్టు డీపీఆర్‌ను పరిశీలిస్తున్న లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సీఈవో రెబెకాదావు

## ఉపశమన కేంద్రం నిర్మాణ పనుల పరిశీలన

**అబ్దుల్లాపూర్‌మెట్, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి):** జీవితం చివరి దశలో ఉన్న రోగుల కోసం బాటసింగారంలో నిర్మిస్తున్న లయన్స్ పావని హోస్పిస్(ఉపశమన కేంద్రం)ను లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సీఈవో రెబెకాదావు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు నిర్మాణ వివరాలను మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ ప్రకాష్‌రావును అడిగితెలుసుకున్నారు. వచ్చే ఏడాదిలోగా నిర్మాణ పనులను పూర్తిచేయనున్నట్లు ప్రకాష్‌రావు తెలిపారు. ఈ కేంద్రం జీవిత చివరి దశలో ఉన్న రోగులకు గౌరవ ప్రదమైన జీవితాన్ని అందిస్తుందన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు బాబురావు, సునీల్‌కుమార్, విజయ్‌కుమార్‌రాజు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏకాగ్రత ఎంతో అవసరం

● విశ్రాంత ఐఏఎస్ అధికారి జగదీశ్వర్

**చంపాపేట, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) :** విద్యార్థులు తమ చదువులు ముందుకు సాగేందుకు ఏకాగ్రత ఎంతో అవసరం అని విశ్రాంత రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ జగదీశ్వర్ అన్నారు. చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్‌లోని శ్రీసరస్వతి ఉన్నత పాఠశాల 32వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగదీశ్వర్‌తో పాటు మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డి, కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి, విద్యావేత్త కొమ్మినేని వికాస్ హాజరై పాఠశాల ఎండీ లెక్కల కృష్ణారెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ లలితారెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, నర్సింహ, శివప్రసాద్, వినయ్, మహేష్ పాల్గొన్నారు.




కర్మన్‌ఘాట్‌లోని హనుమాన్ ఆలయంలో నిర్వహించిన సీతారాముల కల్యాణానికి పట్టు వస్త్రాలను తీసుకొస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కమల దంపతులు


మన్సూరాబాద్ శ్రీరామ్‌నగర్‌కాలనీలో కల్యాణోత్సవంలో పాల్గొన్న టీపీసీసీ ప్రచార కమిటీ కోకన్వీనర్ మధుయాష్కీగౌడ్, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి, కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి


సరూర్‌నగర్‌లోని బంగారు మైసమ్మ ఆలయంలో కల్యాణోత్సవంలో మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, ఆలయ ప్రతినిధులు ఆకుల అరవింద్, బేర బాలకిషన్ తదితరులు

# కమనీయం సీతారాముల కల్యాణం

● రామనామ స్మరణతో మార్మోగిన ఆలయాలు, పురవీధులు

**జోన్ బృందం:** శ్రీరామనవమిని పురస్కరించుకుని ఆదివారం ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్ జోన్ పరిధిలోని వాడవాడల్లోని ఆలయాల్లో సీతారాముల కల్యాణ వేడుకలను కనులపండువగా నిర్వహించారు. ఆయా ఆలయాల వద్ద భక్తుల సందడి కనిపించింది. ఆలయ కమిటీల ప్రతినిధులు, పలువురు ప్రజాప్రతినిధులు, అధిక సంఖ్యలో భక్తులు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నారు. కల్యాణం అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం సీతారాముల శోభాయాత్ర కాలనీ వీధులలో ఘనంగా నిర్వహించారు. తొర్రూర్‌లో జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి కల్యాణంలో పాల్గొన్నారు.

### కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయంలో..

చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్‌లోని హనుమాన్ ఆలయంలో ఆదివారం శ్రీరామనవమిని పురస్కరించుకొని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, కమల దంపతులు సీతారాముల కల్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలను సమర్పించారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### వాటర్ ప్యాకెట్ల పంపిణీ

చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్‌లోని హనుమాన్ ఆలయంలో ఆదివారం శ్రీరామనవమిని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ వాసవి సేవాదళ్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి బిల్లకంటి కిరణ్‌కుమార్‌గుప్తాలు భక్తులకు 20వేల వాటర్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.


అగ్రికల్చర్ కాలనీలో నిర్వహించిన సీతారాముల కల్యాణంలో పాల్గొన్న చంపాపేట కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు చంద్రమోహన్‌రెడ్డి, బీజేపీ అర్బన్ జిల్లా మాజీ అధ్యక్షుడు రంగారెడ్డి


శాలివాహననగర్‌కాలనీలో ఊరేగింపు నిర్వహిస్తున్న కమిటీ కార్యదర్శి శ్రీనివాసయాదవ్ తదితరులు


గడ్డిఅన్నారంలోని భక్తాంజనేయస్వామి ఆలయంలో వేడుకల్లో మలక్‌పేట ఇన్‌స్పెక్టర్ నరేష్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రకాష్‌రెడ్డి తదితరులు


తొర్రూర్‌లో సీతారాములకు పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి


అలకాపురిలోని సాయిమందిరంలో రాములోరి కల్యాణోత్సవంలో మాజీ కార్పొరేటర్ దేప సురేఖ భాస్కర్‌రెడ్డి దంపతులు, కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి


సాహెబ్‌నగర్‌లోని త్రినేత్ర ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి, ప్రేమ్‌నాథ్ తదితరులు


సీతారాముల కల్యాణానికి తలంబ్రాలు తీసుకెళ్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, కొప్పుల లత దంపతులు, టీటీడీ బోర్డు సభ్యుడు నన్నూరి నర్సిరెడ్డి


సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్‌రెడ్డి దంపతులు


ఉప్పరిగూడ రామాలయానికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు తీసుకువస్తున్న డీసీపీ జానకి దరావత్


ఏపీఏయూ కాలనీ ధర్మనిలయం కల్యాణోత్సవంలో సినీ రచయిత, నటుడు తనికెళ్ల భరణి తదితరులు


కర్మన్‌ఘాట్‌లోని హనుమాన్ ఆలయంలో సీతారాముల కల్యాణానికి హాజరైన భక్తులు

## రణదివే ఆశయ సాధనకు కృషిచేయాలి : కీసరి

**వనస్థలిపురం, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి):** పెట్టుబడిదారి విధానంపై అలుపెరుగని పోరాటం చేసిన కార్మిక నాయకుడు రణదివే ఆశయ సాధనకు పార్టీ శ్రేణులు కృషిచేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కీసరి నర్సిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ ఎన్జీవోస్‌కాలనీ లేబర్ అడ్డ వద్ద ఎల్బీనగర్ సీఐటీయూ ఆధ్వర్యంలో రణదివే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. నర్సిరెడ్డి రణదివే చిత్రపటానికి పూలమాలలువేసి నివాళ్లు అర్పించి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సీఐటీయూ ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య, అధ్యక్షుడు రామస్వామి, ఐతరాజు అంజయ్య, అంజయ్యగౌడ్, మల్లేష్ పాల్గొన్నారు.


రణదివే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కీసరి నర్సిరెడ్డి తదితరులు



రణదివే చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న సీఐటీయూ నాయకులు

**మన్సూరాబాద్ :** భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) అగ్రనేత బీటీ రణదివే వర్ధంతిని మన్సూరాబాద్ డివిజన్ ఆటోనగర్‌లో ఆదివారం నిర్వహించారు. సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కీసరి నర్సిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రణదివే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్మిక వర్గ రాజ్యస్థాపనకు, కష్టజీవుల రాజ్యం కొరకు రణదివే చేసిన పోరాటాలను వారు గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమి టీ సభ్యులు ఆలేటి ఎల్లయ్య, ఎర్రగళ్ల సుందర్, రామస్వామి, సుధీర్, వెంకటేశం, కృష్ణంరాజు, లింగం, రాఘవేందర్, లింగస్వామి పాల్గొన్నారు.

## ఆలిండియా డిఫెన్స్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఏజీఎస్ గోపాల్‌రావు కన్నుమూత



**సరూర్‌నగర్, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి):** డిఫెన్స్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జీవిత చరమాంకం వరకు అలుపెరుగని పోరాటం చేసిన ఆలిండియా డిఫెన్స్ ఎంప్లాయీస్ ఫెడరేషన్(ఏఐడీఈఎఫ్) అదనపు ప్రధాన కార్యదర్శి జీటీ గోపాల్‌రావు(73) అనారోగ్యంతో ఆదివారం బడంగ్‌పేట్‌లోని తన నివాసంలో కన్నుమూశారు. రెండేళ్లుగా ఆయన గొంతు క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. అప్పటి నుంచి చికిత్స తీసుకుంటున్న ఆయన పరిస్థితి విషమించి ఆదివారం తుదిశ్వాస విడిచారు. గోపాల్‌రావు డిఫెన్స్ ఉద్యోగిగా ఉంటూ కార్మికుల పక్షాన నిరంతరం పోరాటం చేశారు. కేవలం డిఫెన్స్ ఉద్యోగుల తరఫున మాత్రమే కాకుండా తెలంగాణ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఉంటూ వారి సమస్యలపై సైతం పోరాటం చేశారు. కాన్ఫడరేషన్ ఆఫ్ సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ నాయకుడిగా, డీఆర్డీవోలోని డిఫెన్స్ సివిలియన్ ఎంప్లాయీస్ నాయకుడిగా సదరు ఉద్యోగులు, కార్మికుల పక్షాన ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. ఉద్యోగ విరమణ తర్వాత సైతం ఆయన తన పోరాటం కొనసాగించారు. గోపాల్‌రావు మృతితో తాము పెద్ద దిక్కు కోల్పోయామని డిఫెన్స్ ఉద్యోగులు, పెన్షనర్లు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు వి.కృష్ణమోహన్, అఖిలభారత డిఫెన్స్ పాఠశాలల జాతీయ అధ్యక్షుడు ఎ.వెంకటేశ్వరరావు, పలు సంఘాల నేతలు, ఉద్యోగులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. సోమవారం ఉదయం బడంగ్‌పేట్‌లోని మౌంట్ కర్మెల్ పాఠశాల సమీపంలో గల హిందూ శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.


## దేశ సంక్షేమానికి పాటుపడే ఏకైక పార్టీ బీజేపీ

● రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి

**మన్సూరాబాద్, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి):** నమ్ముకున్న సిద్ధాంతం కోసం కట్టుబడి ఎలాంటి త్యాగాలకైన సిద్ధంగా ఉండడం బీజేపీ కార్యకర్తలకే సాధ్యమని, దేశ సంక్షేమం కోసం పాటుపడే ఏకైక పార్టీ అని రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మన్సూరాబాద్‌లోని జిల్లా పార్టీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జెండా ఆవిష్కరించిన వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి దేశం సంక్షేమం, అభ్యున్నతికి పార్టీ చేస్తున్న సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో బీజేపీ మన్సూరాబాద్ అధ్యక్షుడు మునగాల హరీష్‌రెడ్డి, నాయకులు కడియం రామచంద్ర, నరేష్ యాదవ్, నవకిశోర్‌రెడ్డి, చిట్టిపోలు రవికుమార్, సుధీర్, శాంతిమిత్ర, శరత్, అంబరీష్, అఖిల్‌గౌడ్ పాల్గొన్నారు.

### దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యం : సామ రంగారెడ్డి

ప్రజా సంక్షేమంతో పాటు దేశాభివృద్ధి కేవలం బీజేపీతోనే సాధ్యమని బీజేపీ సీనియర్ నాయకుడు, జిల్లా పార్టీ మాజీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి పేర్కొన్నారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఎల్బీనగర్ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎల్బీనగర్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, నూతి శ్రీనివాస్, విద్యాసాగర్, చంద్రశేఖర్, వాసుచౌదరి, రాజేష్ చౌదరి, విజయ్, క్రాంతి, భగీరథ పాల్గొన్నారు.


సరూర్‌నగర్‌లో బీజేపీ ఆవిర్భావ వేడుకల్లో పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్, ఇతర నేతలు

### నాగోల్ డివిజన్ పార్టీ కార్యాలయంలో..

నాగోల్ డివిజన్ బీజేపీ కార్యాలయంలో డివిజన్ పార్టీ అధ్యక్షుడు పంగా శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీజేపీ ఆవిర్భావ వేడుకలకు స్థానిక కార్పొరేటర్ చింతల అరుణాసురేందర్ యాదవ్ విచ్చేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల సురేందర్‌యాదవ్, నాయకులు పాల్వాయి సంజీవరెడ్డి, కేశిరెడ్డి పద్మారెడ్డి, శివశంకర్ పాల్గొన్నారు.

**ఎల్బీనగర్ :** బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని సరూర్‌నగర్ డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. డివిజన్ పరిధిలోని భగత్‌సింగ్‌నగర్, జేబీకాలనీ, నర్సింహపురికాలనీ, అంబేడ్కర్‌నగర్, హుడాకాంప్లెక్స్, భగత్‌సింగ్‌నగర్ ఫేజ్-2, చౌడీ, వెంకటేశ్వరకాలనీ, శంకర్‌నగర్ ప్రాంతాల్లో పార్టీ జెండాలను ఎగురవేశారు. కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, జైన్‌బాబు, గోవర్ధన్, అంజన్‌కుమార్ పాల్గొన్నారు.

### వనస్థలిపురం కాంప్లెక్స్‌లో..

**వనస్థలిపురం :** బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకుడు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం వనస్థలిపురం కాంప్లెక్స్‌లో పార్టీ రంగారెడ్డి అర్బన్ జిల్లా మాజీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి బీజేపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు నూతి శ్రీనివాస్, ఎల్బీనగర్ కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, విజయ్‌కుమార్, క్రాంతిగౌడ్, వాసు, మధుకర్ పాల్గొన్నారు.


మన్సూరాబాద్‌లోని జిల్లా పార్టీ కార్యాలయంలో బీజేపీ జెండాను ఆవిష్కరిస్తున్న రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి

### తుర్కయంజాల్ మున్సిపాలిటీలో..

**హయత్‌నగర్ :** బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మునగనూర్, బ్రాహ్మణపల్లి, తొర్రూర్, ఉమర్‌ఖాన్, కొహెడ, కమ్మగూడ, రాగన్నగూడ, మన్నేగూడ, తుర్కయంజాల్, ఇంజాపూర్ గ్రామాల్లో జెండా ఆవిష్కరణ చేశారు. బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు ఎలిమినేటి నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండాలను ఎగురవేసి మిఠాయిలను పంచిపెట్టారు. కార్యక్రమంలో బీజేపీ క్రమశిక్షణ సంఘం సభ్యులు బోసుపల్లి ప్రతాప్, నోముల దయానంద్, కొత్త రాంరెడ్డి, బచ్చిగళ్ల రమేష్, నర్సింహగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### సైదాబాద్, ఐఎస్‌సదన్, కుర్మగూడ డివిజన్లలో..

**సైదాబాద్ :** సైదాబాద్, ఐఎస్‌సదన్, కుర్మగూడ డివిజన్లలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సైదాబాద్‌లో కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్‌రెడ్డి, నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్‌చందర్జీ, భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు నిరంజన్‌యాదవ్, డివిజన్ అధ్యక్షుడు సూరజ్, నేతలు రమణ్‌సింగ్, ఆశీష్, దినేష్, ఐఎస్‌సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్‌రెడ్డి, అధికార ప్రతినిధి వీరేందర్ బాబు, డివిజన్ అధ్యక్షుడు గిరిధర్‌రెడ్డి, కుర్మగూడలో మాజీ కార్పొరేటర్ సహదేవ్‌యాదవ్, నేతలు బండ వెంకట్‌రెడ్డి, మధు, మోహనకృష్ణలు పార్టీ జెండాలను ఆవిష్కరించారు.


సైదాబాద్‌లో పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణారెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్‌చందర్జీ తదితరులు